లగ్నం అంతా పూర్తి అయింది. ముహూర్తానికి ఇంకా అరగంట వుంది. ఈలోగా కాలక్షేపానికి కన్నట్టు బ్రాహ్మణపండితులు వేదమన్త్రాలు ఘోషిస్తున్నారు.

అతి ధనికుల ఇంట్లో జరిగే పెళ్ళి ఎలాగుంటుందో వేరే చెప్పాలా? అటు మగపెళ్ళివారికి జరిగే మర్యాదల విషయం అటుంచండి. అతిథులకోసం ఏర్పాటులు ఇంతా అంతా కాకుండా చెయ్యబడ్డాయి. కొన్ని వందల మంది డ్రింకులూ, కాఫీలూ అందిస్తున్నారు; వచ్చే వారిని సత్కరిస్తున్నారు. పందిట్లో కళ్ళు మిరుమిట్లు గొలుపుతున్న వివిధ వర్ణ విద్యుత్కాంతుల్లో, లౌడ్ స్పీకర్ల రభసలో, పిల్లల గోలలో, పెద్దల లొడలొక్కిళ్లలో ఒక్కొక్కసారి వివాహవేదికకూడా గజగజలాడుతోంది.

ఒకవంక కార్పొరేషను బాండుమేళం; వేరొకవంక బయట వచ్చేపోయే కార్లనూ, జనాన్ని ఒక పద్ధతిలో పెట్టే ప్రయత్నాలలో యథాశక్తి పోలీసు సహాయం.

“పదేళ్లనించి ప్రయత్నించగా ప్రయత్నించగా ఇప్పటికి సంబంధం కుదిరింది” అంటూ సంతోషిస్తోంది ఒకావిడ పక్కావిడతో!

“ఈలోగా అమ్మాయి ఎమ్మే పాసయ్యింది...” అందుకుంది మర్యాదలందిస్తున్న ఒక యువతి, పెళ్ళికూతురి సన్నిహిత స్నేహితురాలి హోదాతో.

“రెండేళ్ళు కూర్చుంది. బియ్యేకీ అయింది — ఇంకో రెండేళ్ళు కూర్చుంది..”

“పోనీ, ఏదేనా ఉద్యోగం చెయ్యొచ్చుగా?”

“కావలసినంత ఉంది. ఏమో పెళ్లిచేసుకోవాలో



# అమ్మాయి పెళ్ళి

ధ్యాప పిల్లకుంది. ఉంకోళ్ళలాంటి లేదు. చాలా బుద్ధి మంతురాలు."

వేదిక ప్రాంతంలో వేదమన్త్రా లాగాయి. ఒక్క పొడుం పట్టు దట్టించి పఠిలించాడు బ్రహ్మగారు. మరొక్కసారి తిలకించాడు రిస్టువాచీని. పరికించాడు ఇటూ, అటూ. తల వంకించాడు. లేచి పథికులవంక చూశాడు.

కన్యాదాత పొందా ఒలకబోస్తూ మీసాన్ని ఒక్కసారి సవరించుకున్నాడు.

బ్రహ్మ వివాహ మహామంత్ర సంకల్పం ప్రారంభించాడు.

ఇద్దరు ముగ్గురు పురోహితులు అక్షత లందిస్తున్నారు.

"మేనరికం ఉన్నట్టుంది?"

ఎవరిదో ప్రశ్న.

"ఉంది. చేసుకోలేదని వారికి కోపం."

"ఇప్పుడు వచ్చేరా?"

"ఆఁ— ఆ ఎదురుగా మూడో కుర్చీలో కూర్చున్న బట్టతల బుగ్గమీసం పిల్ల మేనత్త మొగుడు. ఈయన వ్యాపారంలో లక్షలార్జిస్తే ఆయన వ్యవసాయంలో లక్ష లార్జించాడు. కొడుకు బియ్యేమాత్రమే చదివాడు. తన కూతురు పల్లెటూరి రైతు కోడ అవడం వీరికి ఇష్టం లేదనుకుంటా."

"సంబంధాలే దొరకలేదా ఇన్నాళ్లూ?"

ఎందుకు దొరకవూ? ఇప్పుడుమాత్రం పొయ్యేడం లేదా ఎన్నోపేలు? వెయ్యానికీ, వియ్యానికీ, కయ్యానికీ సమాన ఉజ్జీ లుండాలిట. . . తనకంటే తక్కువ చదువువాణ్ణి ఒప్పుకునేదికాదు. డబ్బులేని హెచ్చు చదువువాళ్ళు అసలు పథ్యానికికూడా ఈ ఇంట పనికిరారు. ఎక్కడో ఒక తగిన వరుడున్నాడని తెలిసే లోగానే ఎవరో ఒకరు ఎగరేసుకుపోతున్నారు! పిల్ల మీద పిల్ల నివ్వడానికికూడా వెనుదియ్యడంలేదు.

సరస్వతి కంగారుపడిపోసాగింది. తనకింక పెళ్లి కాదేమోనని నిస్పృహ చెందసాగింది. ఇంతలోకి ఈ సంబంధం వచ్చింది. ఆమెతో సరిసమానంగా చదువు లేకపోయినా, ఆస్తిపాస్తులలోను వాటిలోను తూగగలరు. కంటాక్టర్లు . . . వరుడి వివరాలు పూర్తిగా వినకుండానే సంబంధం తనకు వచ్చిందని సరస్వతి అన్నది.

సంకల్పం పూర్తికావస్తూంది.

వీధి పందిట్లో ఆగిన కారులోనించి అరడజను మంది గబగబా వస్తున్నారు. అప్పేన సంఘం బావటు యువకులు చిరునవ్వు లతికించుకున్న ముఖాలతో ఎదురునన్నాహాలు చేస్తున్నారు.

ఎందుకో పలుగురి కళ్ళూ అటు తిరిగాయి. ఎవరో ఏదో అంటున్నారు. మరివెవరో ఎవరి కాలో కుర్చీయో తగిలి జారిపడ్డారు, ఓ పిల్లవాడిమీద. మరికొందరు లేవబోతున్నారు. సరిగా కనపడ్డంలేదని ఆడంగులు డజనుమంది ఒక్కుమ్మడిగా నిలబడి మెడలు వంకర్లుగా సాగిలవారు.

ముహూర్తం సమీపించింది. గుండువాయిద్యాల ఘోష పెరిగింది.

ఎవరో పాప పాపం, గొల్లుమంటూంది. తల్లి ఎత్తుకోబోతూంది. పది మగతలలు విసుగుతో ఇటు తిరగబోతున్నాయి.

అప్పుడు జరిగింది: పెళపెళమని పిడుగులు పడ్డాయా? కాదు — కాదు.

కాని, అటునించి గుండెలు పేల్చి పిప్పిచేసే పిడుసు వినవచ్చింది. అది మీదిమీదికి ఎగిరివస్తూంది.

వధువు తానున్న సమాధినుంచి అదిరిపడి మేలుకున్నది.

"నా కొంప ముంచేస్తున్నారా?" అనే పల్లవివేపు చూడబోయింది.

తెర అడ్డుగా ఉంది.

మరి క్షణానికి జరగనే జరిగింది. ఒక పెల్లువ పిరుసుకు పడినట్టు, నిలువెత్తునా చెట్టు కూలిపడినట్టు, ఎవరో యువతి వధూవరుల మధ్యగా పడిపోయింది.

ఖులుసు రత్న

ఆ పాటుకి తెర జారి పడింది. తెరచాపకొయ్య విరిగి పడిపోగానే ఊగిసలాడిపోయే పడవ మాదిరయింది వేదిక.

పిపుమీద పడిన పరుపుకి అదిరి. తటాలున లేచి పట్టు, ఒక్కుమ్మడిగా అనేకులు నిలబడ్డారు. పలుగురు ఆడవాళ్ళు ఆ అమ్మాయిని బయటికి లాగుతున్నారు.

ఆమె పెళ్లికొడుకు కాళ్ళు పట్టుకుంది. గొల్లుమంటూంది. వధువు పూర్తిగా కళ్ళు తెరిచింది. ఆమెని పరిశీలిస్తూంది. దిబ్బుదిబ్బుమంటూన్న తన గుండెల సదిమిపట్టు లేకపోతూంది.

బలవంతాన తన కాళ్లను లాక్కున్నాడు వరుడు. కంగారుపడిపోతున్నాడు. పదిగజాల దూరం అమాంతంగా పరిగెత్తిపోయాడు.

అంతా చూస్తూనేఉంది పెళ్లికూతురు. అంతే కాదు. అతను గజగజవణికిపోతున్నాడు; పీట్లగారిపోతున్నాడు.

ఆ అమ్మాయి లేవబోయింది. తూలిపోయింది. ఎవరిమీదనో వాలిపోయింది.

కన్యాదాత రాతిబొమ్మలా ఉండిపోయాడు, ఎక్కడ ఎవళ్ళు ఎత్తుకుపోతున్నారో అన్నట్టు కూతుర్ని కావలించుకుని ఓలా అయిపోతూంది తల్లి.

ఎప్పుడో ఆగిపోయాయి మంత్రమూ, తంతూ. రివ్వురివ్వున ఎగురుతున్నాయి మాటలు. వధువు మేనమామ కాపోలు పెళ్ళికొడుకు తండ్రి రెక్క పట్టుకుని నిలదీస్తున్నారు.

అంతటి రభసలోను ధ్వనిలోంచికూడా కొన్ని కొన్ని పదాలు వినబడుతూనేఉన్నాయి.

"కడుపుతూన్న పిల్లకూడానూ—"

"ఆరోనెలో, ఏడోనెలో—"

"ఇరవయ్యేళ్ళుంటాయ్."

"ఈ దిక్కుమాలిన సంబంధం దొరికిందేమిటే దొరగ్గా దొరగ్గా . . ."

కందిపోయిన మొహంతో సివంగిలాగ తయారయింది పెళ్లికూతురు. చటుక్కున నిలుచుంది. పలుగురు అమ్మలక్కలు ఆమెను కావలించుకుంటున్నారు పీడుపు మొహాలతో, ఆమెను వదలకుండా సాగిలపడుతూంది తల్లి రాగాలతో.

ఒక్క విసురుతో తల్లిని విదిలించుకుని, వారినీ వీరినీ తోసుకుంటూ తూలిపోతూ విసవిసా వెళ్ళిపోయింది వధువు!

⁂

గదిలో మేడమీద బిగించుకుకూర్చున్న సరస్వతి తలుపులు తెరిచింది.

టకటక దిగివచ్చింది. ఒక కాళీమూర్తిలా గుంది, కళ్ళు ఎర్రబడి, జుట్టూ పీరా చిందరవందరై. పెళ్లిపందిట్లోకి తిన్నగా వెళ్లింది, అడ్డువచ్చిన వారిని మర్చి తోసుకుంటూ.

గుంపులుగుంపులుగా కూడి ఎందరో వాటికి వచ్చినట్టు మాట్లాడుకుంటున్నారు. ఒకమూలగా నిలబడిపోయిన పెళ్లికొడుకు చుట్టు అతనివాళ్ళు పద్మవ్యూహం పన్నారు. అతిథులు చాలామంది గాలిలో కరిగిపోయారు. పేరంటాళ్ళమధ్య ఆమె తల్లి తల మొత్తుకుంటూ రాగాలు తీస్తూఉంది.

సరస్వతి తిన్నగా పెళ్లికొడుకువేపు వెళ్లింది. వ్యూహం విడిపోయి దారి ఇచ్చింది.

"మిస్టర్! జరిగిందేదో జరిగింది. ఇదే ముహూర్తానికి ఆ పిల్లని పెళ్లిచేసుకోండి" అంది పిల్లి సంత మర్యాదతో.

"ఛీ అదెవత్తో నే నెరగ.— దాని మొహంకూడా చూళ్ళే. అటువంటి మనిషిని కాదని ఎన్ని సార్లు చెప్పాలి?"

అదివరకే కందిపోయిన మొహాన్ని ఇంకా చింపుకుంటూ అతను చీదరించుకుంటున్నాడు.

"మీరనేది చాలా చాలా బావుంది." అని వ్యంగ్యంతో అతి నిక్కచ్చిగా మాట్లాడసాగింది సరస్వతి. అంతా నిశ్శబ్దంగా వ్యవహారాన్ని తిలకిస్తున్నారు. "మా లెక్క ప్రకారం మీరే చాలా నిజాయితీ కలవారన్న మాట! మిగిలినవాళ్లంతా..."

"అని నే అన్నే, ఏదో మోసం అని ..."

"అదే నే నంటూంటా. ఎవరో ఏదో ఏదో చేస్తున్నారంటారేం? మీరేదో చేస్తేనే కద ఇంత యింది. ఆ పిల్లని పెళ్లి చేసుకుంటారా లేదా?"

"ఛీ—వెధవ లంకుముండెవత్తో—"

సరస్వతికి ఇక కోపమాగింది కాదు. అతని దవడ మీద పాచి పాడేల్మనిపించింది!

"లంకుముండట! లంకుముండ! ఆ లంకుముంత

తోటిగా కాపురంచేసి, కడుపు చేశావ్; దాని కొంప ముంచావ్; నన్ను గంగలో దింపబోయావ్! పదు, ముందు పదు!"

అతను నిర్ఘాంతపోయాడు. తప్పరిల్లి చెయ్యెత్తబోతున్నాడు. పదిమందీ కలగజేసుకుంటున్నారు.

ఆమె చరచరా వెళ్ళిపోయింది.

ప్రతిమలయిన పదిమంది పెద్దలూ, ఇంతవరకూ ఏదో రాజీప్రయత్నాలతో ఉన్నవారూ గతుక్కుమన్నారు.

వినవిసా వెళ్ళిపోయాడు పెళ్ళికొడుకు. పురోహితులు గాయత్రి జపిస్తూ గావంచాలు దులుపుకుంటున్నారు.

* * *


చెప్పబడిపోయిన పెళ్ళికొంపలో ఒకరి మొగం ఒకరు తేరిపార చూసుకోకుండా జాగ్రత్తగా తిరుగుతున్నారు.

ఎప్పుడు లేచిందో, ఏం చేస్తోందో పెళ్ళికూతురు ఎవరూ గమనించలేదు. ఆ క్రితంరాత్రి భాగోతం జరిగేవేళవరకూ ఆడా మగా అంతా ఆమెను పూసుకు తిరిగినవారే! అంతవరకూ ఆమె కథానాయిక... ఇప్పుడు అవంత మరిచిపోవలసిన మనిషి!

ఎటువచ్చీ ఆ ఇంట్లో విపరీతంగా చలనం కనబరుస్తున్న వ్యక్తి ఆమె తల్లి. కనపడినప్పుడల్లా మనిషి మనిషి దగ్గరా కంట తడి పెడుతూనేఉంది. పెళ్ళి జరిగినా, జరక్కపోయినా ఆమెకు ఖర్చూ, శ్రమా ఒకటే అయింది. వచ్చిన బంధువులందరికీ కాఫీ ఉప్మాలు తప్పవు కదా! పిండాకూడు తప్పదు కదా.

ఉదయం తొమ్మిదయ్యేసరికి సరస్వతి మేడమీద నించి గబగబా దిగివచ్చింది. హాలులో తీరుబడిగా కూర్చున్న స్త్రీజనం దృష్టి అంతా అటు మళ్ళింది. ఆమె వీథిలోకి దారితీసింది. కారును బయటికి తీయించి ఎక్కడికో వెళ్ళిపోయింది.

నాలుగైదురోజులు అదేపనిగా ఆస్వాదించింది కారు విహారం. మద్రాసు వీథులన్నీ తిరిగింది. కనబడిన స్నేహితురాళ్ళనల్లా పలకరించింది. లాభంలేదు. ఎవరూ ఆ అమ్మాయిని ఎరగరు. ఆ గడబిడలో ఏదో యథాలాభంగా చూడ్డమేగాని ఆమెను ఎవరూ మళ్ళీ చూడలేదు. ఆమె పేరు మొదలే తెలియదు.



"అంతగోలా అయ్యి, ఆమెకోసం వెదకబోయేసరికి మాయమయ్యింది! ఎలా వచ్చిందో అలా..."

"అవును. వచ్చిన పని అయిపోయింది కదా! ఇంకా మిగిలిఉంటే కాకుల్లా పొడిచెయ్యరూ నలుగురాడవాళ్ళూ రకరకాల ప్రశ్నలతో?"

"కూడా ఎవరొచ్చారో!"

"వచ్చుంటారు. ఎవరు చూశారూ? ఎవరిక్కావాలి? ఆ కంగారులో నిన్ను చూస్తుంటే నీరైపోతున్నాం. గుండెలు దడదడ కొట్టేస్తున్నాయ్. అసలావిడ గొడవ ఎవళ్ళం పట్టించుకున్నాం? ఆలోచిస్తుంటే ఇప్పుడు —ఆవిడ వెళ్ళిపోడంకూడా చూసిన గుర్తు లేదు."

శారదా విద్యాలయంలో టీచరుగా ఉన్న స్నేహితురాలిని వదిలి బయలుదేరింది. వాణీమహలుకు ఎదురుగా ఉన్న బస్సుస్టాపువేపు ఆమె దృష్టి పడి నిలిచిపోయింది. కారు ఆపి, చటుక్కున కిందికి దిగింది.

పది పదిహేనుగురు బస్సుకోసం నిలబడిఉన్నారు. ఒక ముసలివానితో మాట్లాడుతూ ఆ స్త్రీ కనపడింది. ఆమె ఈమెని చూసినట్టు లేదు.

వినవిసా వెళ్ళి ఆమె చెయ్యి పట్టుకుంది సరస్వతి. గతుక్కున తిరిగి సంభ్రమాశ్చర్యాలతో ఆమె చూడసాగింది.

"నే గుర్తు రాలేదా?"

ఆమె తెల్లబోయి చూస్తూనేఉంది.

"ఇంతచేస్తే అయిదురోజులుకూడా కాలేదే?"

"అబ్బే, రాలేదండీ. ఎక్కడో కలుసుకున్నామేమో?" అంటూ ఇంకా వింతగానే చూస్తోంది.

"పొరబడ్డారేమో! మీరే బాగా ఆలోచించండి."

సరస్వతి మూడు పెళ్ళి మంత్రాలు కొట్టింది.

"పొరబాటు కాదండీ. మీరే ఒకవేళ నన్ను గుర్తుపట్టి ఉండరు!" కొంచెం తేరుకున్నదయి సరస్వతి మాట్లాడసాగింది.

"గుర్తుపట్టలేరు! ఏమంటే, మీరు అసలు నావేపు చూశారో లేదో! అప్పటి నా పరిస్థితి అటువంటిది. తలుచుకుంటేనే గుండె గతుక్కుమంటుంది. ఎంతటి ఆడదీ గజగజలాడిపోతుంది. మీరుకాబట్టి నిలబడగలిగా రంటాను. అదే నేనైతే ధైర్యంలేక నుయ్యో గొయ్యో చూసుకునేదాన్ని. ధర్మం మీ పక్షం ఉంది. గుండె నిబ్బరం ఉంది. మీరు రాగలిగారు. ఆ మనిషిని నిలబెట్టారు. నన్ను రక్షించారు. మీ ఉపకారానికి థాంక్స్ చెప్పుకునేదానికికూడా మరి మీ పత్తా లేదు."

గుడ్లప్పగించి వింటున్న ఆ యువతి చివరికి చిరునవ్వుతో అంది:

"క్షమించాలి. మీరనేది ఒక్క మాటకూడా నాకు బోధపడడంలేదు. మీరు ఎవర్ని చూసి ఎవరను కుంటున్నారో!"

విస్తుపోయింది సరస్వతి.

"మొన్న పదహారో తారీఖు రాత్రి మీరు మాయింటికి పెళ్ళికి రాలేదా, సుమారు ఎనిమిదింటికి? గోపాలపురంలో మేడ. . ."

## ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

### ముఖ్య గమనిక

మాకు పంపే వ్యాసాలు, కథలు, చిత్రాలు వగైరాలతోపాటు తగినన్ని స్టాంపులు అంటించి, తమ అడ్రసు వ్రాసిన కవరు పంపాలి. అలాంటప్పుడే ప్రచురించలేనివాటిని వెనక్కు పంపడం జరుగుతుంది.

ఆమోదించినవాటి విషయం వారికి తెలియపరుస్తాము.

స్టాంపులతోడి కవర్లు పంపకుండా తర్వాత వాటి విషయమై ఉత్తరాలు వ్రాస్తే ప్రయోజనంలేదు.

—ఎడిటర్

**కీర్తి**

కీర్తి మార్గం స్వర్గమార్గంలాంటిది. చాలా దుర్గమమైనది.

—స్టెర్న్

ఆమె అడ్డంగా తల తిప్పుతూనేఉంది.

"మిమ్మల్ని అన్యాయం చెయ్యడానికి సిద్ధపడిన ఆ మనిషికే నచ్చచెప్పి, మీ ఇద్దరి పెళ్ళి చేసెయ్యాలని దీక్ష కట్టుకున్నా."

ఆమె నవ్వసాగింది. "నాకు పెళ్ళా? మళ్ళీనా? ఎన్ని పెళ్ళిళ్ళు చేసుకోమంటారండోయ్?"

సరస్వతి తీవ్రంగా ఆమె ముఖంలోకి చూడసాగింది. ఏదో తళుక్కున మెరిసినట్లయింది. చటుక్కున ఆమె రెండుచేతులూ దొరకపుచ్చుకుంది.

"ముహూర్తంవేళకి సరిగా మీరు వచ్చి సంగతులు బయటపెట్టకపోతే అతన్ని కట్టుకునిఉండేదాన్ని కదా! అన్యాయంగా మనిద్దరి జీవితాలూ నాశనమయ్యేవి. సరే, మీరుకాదు ఆ వ్యక్తి అంటారు. ఆ వచ్చిన మ్మాయి కడుపుతో ఉంది."

"కడుపుతో ఉన్న సుమారు నా ఈడు వాళ్ళెందరు లేరు?" ఎకసక్కెంగా ఎదురుప్రశ్న వేసింది.

వినిపించుకోకుండా అందుకుంది సరస్వతి: "ఆ కుడి చెవికింది మచ్చ నాకు గుర్తుంది. మీరు గొల్లున ఏడుస్తూంటే ముందు కనిపించిందదే నాకు. నాకంటే మిమ్మల్ని బాగా గుర్తుపట్టగలిగిన కొన్ని డజన్ల నా స్నేహితురాళ్ళున్నారు. నాతో రండి. ఆ ఎదురు మేడలోనే ఇద్దరున్నారు. ఎందుకు మీరు తప్పించుకు తిరుగుతున్నారో అర్థంకావడంలేదు. నాలుగు రోజుల్నించి ఊరంతా గాలిస్తున్నా మీకోసం. రండి నాతో"

ఈ విధంగా విసురుగా మాట్లాడుతున్న సరస్వతిని చూస్తూ నిర్వెరపోయింది.

"ఇప్పుడు బుజావులూ, సాక్ష్యాలూ ఎందుకులెండి" అని నీరసంగా అంది. "ఎందుకొచ్చిన గొడవ పడి బజారులో! మీ అనుమానం తీరుస్తాలెండి. ఆ అమ్మాయిని నేనే" అంది. అని సరస్వతికేసి అదోలా చూసింది, 'అయితే ఏం?' అన్నట్లు.

"హమ్మయ్య. ఆ తరవాతేమయింది చెప్పండి?"

"ఏం ఉంది? నా దారిని నే పోయా."

"అంటే? అతను పెళ్ళిచేసుకోనన్నాడా?"

"వాడెందుకండీ నాకూ? వాడెవడండీ?"

సరస్వతి ఉక్కిరిబిక్కిరవుతూంది. "మరి . . . మరి. . "


ఒక పని ఒప్పుకున్నా. అయిపోగానే నా స్నానాన్ని వేసోయా."

ఇప్పుడు నిజంగా సరస్వతి గుండెల్లోగు, బుర్ర లోను దీపావళి ప్రారంభమయింది. జవజవలాడ సాగింది.

ఆ అమ్మాయి చెప్పుకుపోసాగింది:

"రహస్యం దాచాలనే నియమమూ లేదు, దాస్తానని నే మాటా ఇవ్వలేదు. నా కష్టనష్టాలకు ఎవళ్ళో బాధ్యత వహించారు. మిమ్మల్ని అయోమయంలో ఉంచడం మంచిది కాదనుకుంటాను."

ఇక వేరే ఏమీ చెయ్యడం చేతకాక గుడ్లు అప్పగించి వింటూంది సరస్వతి.




"రెండురోజులు ముందుగా నా భర్తగారి దగ్గిరికి ఎవరో వచ్చారు. ఓ సీనులో, ఓ పెళ్ళిసీనులో నే యాక్టు చెయ్యాలన్నారు. ఆ పార్టుకి కడుపుతో ఉన్న అమ్మాయి కావాలిట. రెండువందలు రూపాయలు ఎడ్వాన్సు ఇచ్చి వెళ్ళారు. యాక్టుచేసేముందు పేర్లను చెప్పారు. ఒకటొక్క రిహార్సలు ఇచ్చారు, మా ఇంట్లోనే. పని అయిపోగానే మిగిలిన మూడువందలూ ఇచ్చి నన్ను టాక్సీలో దిగబెట్టారు."

కొంతసేపటికిగాని సరస్వతి నోట మాట పలక లేదు.

"అయిదువందలకి పెళ్ళి చెడగొడతారా?"

"నేనేం చెడగొట్టానండీ? అయిదువందలు చేదా? ఎన్ని నెలలు తంటాలుపడి ఎందరి కాళ్ళట్టుకుంటే వచ్చేను? సినిమా యక్ట్రస్టు బతుకు మీకేం తెలుసు?"

"అయితే ఎవరు చేయించారంటారు ఇదంతా?"

ఆమె నవ్వింది.

"ఏమో! మిమ్మల్ని ప్రేమించినవాళ్ళయి ఉండవచ్చు. ఎన్ని పాడుపనులైనా చేయిస్తుంది ప్రేమ. అమాంతం ఖూనీకూడా చేయిస్తుంది ప్రేమ" అంటూ ఒక నమస్కారం పెట్టింది. "ఇంక సెలవండి. రిహార్సలుకి వెళ్ళాలి. అన్నట్లు చెప్పడం మరిచిపోయా — ఈ చీర ఆ డబ్బులోంచే కొనుక్కున్నా, మీ ధర్మమా అంటూ. మీ కెప్పుడేనా ఏదేనా అవసరం ఉంటే చెప్పండి. తప్పకుండా చేస్తా. ఏ పార్టైనా యాక్టుచెయ్యగలన్ను" అంటూ ఆ వర్ధమాన తారామణి కదిలి వెళ్ళిపోయింది, అప్పుడే వచ్చి ఆగిన బస్సువేపు.

సరస్వతి నిలబడిపోయింది, ఖాళీఅయిపోయిన బస్సుస్టాపు చూస్తూ! ★

**తెల్ల వెంట్రుకలుండవు**

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని "మాకేష్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ఆయిల్ తెల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదటి తెల్పని నలవిగా మారి, ఆయాస్థానే నల్ల వెంట్రుకలే వచ్చును. ఈఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభంపొందినవారు 1000 ప్లైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10—.

**BENGAL AYURVED BHAWAN (55)**
**P.O. Katri Sarai (Gaya)**



**శుభవార్త**

శరీరంలో ఏ భాగంలో సైనా, పేరేదైనా ఏన్నాళ్ళ నుండి బాధపడు తున్నా, అన్ని మొండి వ్యాధులకు డాక్టర్ N.S.రావుకు తెలుపండి. మీ సమీప పట్టణపు బ్రాంచి వేది కొరకు వ్రాయండి.

శాస్త్రీ న్ ప్రోడక్ట్స్,
హైదరాబాద్—4. ఫోన్: 38498

—SWASTIK